వనపర్తిలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 5 : స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త , మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని వనపర్తి ఎమ్మెల్యే మేఘా డ్డి అన్నారు. శనివారం కలెక్ట రేట్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభి వృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హిం చారు. ఈ వేడుకలకు కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరి ధ్‌తో పాటు ఎమ్మెల్యే ముఖ్య అతి థులుగా హాజరై జగ్జీ వన్‌రామ్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ జీవి తాన్ని యువత ఆదర్శంగా తీసు కొని ముందుకు సాగాలన్నారు. త్వరలోనే ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి షెడ్యుల్డ్ కులాల సమస్యలపై చర్చిం చేందుకు చర్యలు తీసుకుం టామన్నారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లా డుతూ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ భార త తొలి ఉప ప్రధానిగా , రక్షణ శాఖ మం త్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా కీలక పాత్ర పోషించారని చెప్పారు. బాబూ జగ్జీ వన్ రామ్ ఆశించిన విధంగా ప్రతి ఒక్క రూ వ్యక్తిగత సంస్కరణతో, మంచి విద్య ను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాల న్నారు. యువతకు ప్రస్తుతం ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్టాండప్ ఇండియా , టీ ప్రైడ్ వంటి పథకాలతో స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం కల్పిస్తుం దని చెప్పారు. వాటిని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. అ నంతరం ఎస్పీ రావుల గిరి ధ్ మాట్లా డుతూ సమాజంలో సమున్నత స్థాయికి ఎదగడమే మన లక్ష్యంగా ఉండాలని, అది మ నం వ్యక్తిగతంగా మంచి ఆలో చనలతో ఉన్నప్పుడే సాధ్యమవుతుందన్నారు. అ నంతరం ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ నా యకులు గంధం గట్టన్న, గంధం నాగ రాజు, కోళ్ల వెంకటేశ్, మిషేక్, మీసాల రాము తదితరులు మాట్లా డారు. షెడ్యూ ల్డ్ కులాల అభివృద్ధి కోసం చర్యలు తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సాం స్కృతిక శాఖ కళాకారులు ప్రజావాగ్గేయకా రుడు రాజారాంప్రకాశ్ పాడిన పాటలు , సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆక ట్టుకున్నాయి. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ డ్డి, అదనపు కలెక్టర్ యాదయ్య, ఎస్సీ కార్పొ డేషన్ ఈడీ మల్లి కార్జున్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివా స్ గౌడ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, అధికారులు, షెడ్యూల్డ్ కులాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

నాణ్యత పాటించకుంటే కఠిన చర్యలు

- హోటళ్లను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

ఆహార పదార్థాలను తనిఖీ చేస్తున్న కమిషనర్

పెబ్బేరు, ఏప్రిల్ 5 : హోటళ్ల నిర్వాహ కులు ఆహారం తయా రీలో నాణ్యతా ప్రమాణాలు పాటిం చకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని పెబ్బేరు మున్సిపల్ కమి షనర్ అశో క్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక భోజన హోటళ్లను తమ సిబ్బందితో కలిసి తని ఖీలు నిర్వహిం చారు. ప్రమా ణాలు పాటిం చని పలు హో టళ్లకు రూ.11,500 జరినామాలు విధిం చారు. ఆహార పదార్థాల తయా రీ తాజా కూరగాయలు వాడాలని, నిల్వ ఉంచిన పదార్థాలు వాడరాదన్నారు. రోజుల తర బడి ఫ్రిడ్జ్‌లలో పెట్టి, నాణ్యతకు తిలోదకా లు ఇస్తే సహించేది లేదన్నారు. ఇక నుంచి తరచూ తనిఖీలు నిర్వహిస్తామని, నిబం ధ నలు పాటించని హోటళ్లకు జరిమానాలతో పాటు వాటిని సీజ్ కూడా చేసి కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ గణేశ్‌బాబు, ఎన్విరాన్ మెంటల్ ఇంజినీర్ యోగేశ్‌కుమార్, జవాన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

మండల పూజలో పాల్గొన్న సింగిరెడ్డి వాసంతి

సింగిరెడ్డి వాసంతిని సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 5 : జిల్లా కేంద్రం లో రోడ్ల విస్తరణలో భాగంగా పాత జ్ఞార్ వీరాంజనేయస్వామి దేవస్థానం పునర్నిర్మా ణంలో భాగంగా 45రోజులు మండల పూ జ, గణపతి హోమం కార్యక్రమం నిర్వ హించారు. శనివారం నిర్వహించిన మం డల పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆమెను ఆలయ నిర్వాహకులు శాలువాతో సన్మానిం చారు. వనపర్తి జిల్లా అభివృద్ధి ప్రదాత నిరంజన్‌రెడ్డి ఇచ్చిన మా ట ప్రకారం గుడిని పునర్నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసు కొచ్చారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్వా హకులు నీలస్వామి, ఎర్ర శ్రీను, వెంక టయ్య, బాలస్వామి, సూర్యవంశం గిరి, మోహన్, సునీల్, శివలక్ష్మణ్‌గౌడ్, బాల రాజు, రాజు, రవి, జస్వంత్, ఇమ్రాన్, ము నికుమార్, అలీం పాల్గొన్నారు.

శ్రీ రామ నవమికి ఆహ్వానం

ధరూరు, ఏప్రిల్ 5 : సీతారాముల క ల్యా ణోత్సవానికి పొగుంట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నాగర్‌దొడ్డి వెంకట్రా మిరెడ్డికి ఆహ్వాన పత్రికను గ్రామస్తులు అందజే శారు. మండలంలోని నీల పల్లి లో ఆది వారం ఆలయం వద్ద నిర్వహించే వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కా ర్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బో య హన్మంతు, బోయ ఈరన్న, విజ య్‌గౌ డ్, సవారన్న, చాకలి రంగన్న, ఈరన్న, మునెప్ప, వీరేశ్, జగన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కొత్తకోట చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అమరచింత బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు

వడ్డేపల్లి తాసీల్దార్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

మల్దకల్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కేవీపీఎస్ నాయకులు

బడుగుల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్‌రామ్

- ఊరూరా విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించిన నాయకులు, అధికారులు

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, ఏప్రిల్ 5 : దేశంలో దళితుల అభివృద్ధి విశేషంగా కృషి చేసిన సంఘ సంస్కర్త , బడుగుల ఆశా జ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ అని ఆయన స్ఫూర్తిని నేటి యువత కొనసా గించాలని పలువురు వక్తలు కొనియా డారు. బాబూ జగ్జీవర్‌రామ్ జయంతి సందర్భంగా శనివారం జోగు ళాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో ఆయా మండలాలు, గ్రామాల్లో ప్రభుత్వ కార్యాల యాల్లో ఆయన విగ్ర హాలు, చిత్రపటాలకు అధికారులు , నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళా శాల ఆవరణలో మహ నీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో, పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ డ్డి నివాసంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ మాట్లాడుతూ సమా జంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియా డారు. అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర వహించారని ఆయన తెలిపారు. మల్దకల్ మండల కేంద్రంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రెప్ప, సీఐటీయూ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆత్మకూర్, అమరచింత మండలాల్లో మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటం, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.

మదనాపురంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

అప్పారెడ్డిపల్లిలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

వనపర్తిలోమాజీ మంత్రి నివాసంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గట్టు ఎంపీడీవో కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు , నాయకులు

గట్టు తాసీల్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నివాళులర్పిస్తున్న మహనీయుల స్ఫూర్తి వేదిక నేతలు


గోపాల్‌పేటలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సామాజిక న్యాయం కోసం కృషి చేసిన మహోన్నతుడు

- కలెక్టర్ సంతోష్

గద్వాల, ఏప్రిల్ 5 : సమానత్వం,సామాజిక న్యాయం కోసం అహర్ని శలు శ్రమించిన డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా దవా ఖాన ఎదురుగా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో నిర్వ హించిన జయంతి వేడుకల్లో ఎస్పీ శ్రీనివా స్‌బా వ్‌తో కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో కలెక్టర్ మాట్లా డారు. జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా ఆ తర్వాత భారత నిర్మాణంలో అపూర్వ సేవ లు అందిం చలని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పిం చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, అధికారులు సరోజ, రమేశ్‌బాబు, నాగేంద్రం, మల్లికార్జున, కార్యక్రమ నిర్వాహకుడు పరుశరాము పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే బండ్ల

అణగారిన వర్గాల అభివృద్ధికి ఎన తొ కృషి చేసిన గొప్ప వ్యక్తి బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హ న్ డ్డి అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే అంబేద్కర్ నగర్‌లో ఆయన విగ్ర హానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా దవాఖాన సమీపంలో ఉన్న ఆయన విగ్ర హానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గడ్డంకృష్ణారెడ్డి, బండారి భాస్కర్,శ్రీధర్‌గౌడ్, వెంకట్రా ములు, విజయ్, మురళి, మన్యం పాల్గొన్నారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో మాజీ జెడ్పీచైర్‌పర్సన్ సరిత పా ల్గొని నివా ళులర్పించారు.

గద్వాల జిల్లా కేంద్రంలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎస్పీ

గద్వాల జిల్లా కేంద్రంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండ్ల

ఎస్పీ ఆధ్వర్యంలో..

గద్వాల అర్బన్,ఏప్రిల్ 5 : రక్షణ మంత్రిగా దేశానికి సేవ లు అందించిన గొప్ప వ్యక్తి మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవ న్ రామ్ అని ఎస్పీ తోట శ్రీనివాస రావు పేర్కొన్నారు. బా బూ జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో డీఎస్పీ మొగిలయ్య, సీఐ శ్రీను, ఆర్ఐ వెంక టేశ్, ఎస్సై కల్యాణ్, ఆర్ఎస్సై విజయ్ భాస్కర్, చంద్రకాంత్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి రావుల పరామర్శ

బాలయ్యను పరామర్శిస్తున్న నందిమల్ల అశోక్, నాయకులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 5 : జిల్లా కేంద్రంలోని 22వ వా ర్డుకు చెందిన నక్క శాంతమ్మ ఇటీవల అ నారోగ్యంతో మృతి చెం దారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ డ్డి మృతురాలి భర్త బాలయ్యను ఫోన్‌ద్వారా పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మృతు రాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రావుల పంపించిన రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం

కొత్తకోట, ఏప్రిల్ 5: కొత్తకోట పట్ట ణంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి దేవరకద్ర పట్టణానికి చెందిన కరణం లక్ష్మీకాంతరావు. గురుస్వామి దంపతులు విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణంలో భాగంగా గర్భాలయ పిల్లర్ దాతగా రూ.2,51,116లు విరాళాన్ని అయ్యప్ప సేవాసమితి సభ్యులకు అంద జేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి సభ్యులు బ్రహ్మశ్రీ గోపాలకృష్ణ గురుస్వామి, ధూపం నాగరాజు, లింగేశ్వర్, పొగాకు అనిల్ కుమార్, లక్ష్మీనారాయణలు వారికి ధన్యవా దాలు తెలిపారు.

అఖిలపక్ష ఐక్యవేదిక వారోత్సవాలు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 5 : అఖిలపక్ష ఐక్య వేదిక ఏర్పాటై నాలు గేండ్లు కావస్తున్న సందర్భంగా వారోత్సవాలను 45రో జుల పాటు నిర్వహిస్తున్నట్లు అఖిలపక్ష ఐక్య వేదిక జిల్లా అధ్య క్షుడు సతీశ్‌యాదవ్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన సమా శేంలో ఆయన మాట్లాడుతూ ఇంతకు ముం దు ప్రజలు వచ్చి సమస్యలు చెప్పేవారని, ఇక నుంచి ప్రజ లు వద్దేకే పోయి సమస్యలను స్వీకరించి వార్డు, గ్రామం, మండలం , జిల్లా కమిటీలను వేయడం జరుగుతుందని, ప్రజలు చెప్పే సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టి కి, అధికా రుల దృష్టికి తీసు కొస్తామని అవి పరి ష్కారమయ్యే వరకు పో రాడుతామన్నారు. కార్యక్రమంలో ఐక్య వేదిక నేతలు వెంక టేశ్వర్లు, శంకర్, యాదయ్య, సతీశ్, భరత్, శివకుమార్, బాలు, పాషా, కుమార్, శ్రీనివాసులు, సురేశ్, రాముడు, కృష్ణయ్య, నాగరాజు, అన్వర్ ఉన్నారు.

ఇన్‌కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం

సింగం కీర్తి

వడ్డేపల్లి, ఏప్రిల్ 5: మండ లంలోని కొంకల గ్రామానికి చెం దిన సింగం గోవర్ధన్‌రెడ్డి, ఉషా రాణి కూతురు కీర్తి ఆన్ లైన్‌లోనే కోచింగ్ తీసుకొని ఇన్‌కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం సా ధించింది. పదోతరగతి వరకు వట్టెం నవోదయలో చదివింది. వనపర్తిలో ఇంటర్, హైదరా బాద్ వీఎన్ఆర్‌లో బీటెక్ చదు వు పూర్తి చేశారు. జనవరిలో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలో మంచిమార్కులు సాధించి అసిస్టెంట్ ఆఫీసర్‌గా చెన్నైలో ఉద్యోగం సాధించినట్లు తల్లిదండ్రులు తెలిపారు.

చికిత్స పొందుతూ దివ్యాంగుడు మృతి

గట్టు, ఏప్రిల్ 5 : రోడ్డు ప్రమాదంతో తీవ్రంగా గాయప డిన దివ్యాంగుడు చికిత్స పొందుతూ కర్నూల్ దవా ఖానలో మృతిచెందిన ఘటన శనివారం చోటుచేసుకున్నది. కర్ణాట కలోని ఎరిగేరకు చెందిన శ్రీనివా సులు(55) ట్రైసికిల్‌పై శు క్ర వారం గద్వాలకు వెళ్లాడు. తిరుగు పయనంలో తాటికుం ట-త ప్పెట్లమెట్టు మీదుగా ఎరి గేరకు బయలు దేరాడు. ఈ క్రమంలో తాను వెళ్లే మార్గాన్ని మరచి నిర్మాణంలో ఉన్న భార త్‌మాల రోడ్డుపై ప్రయా ణించాడు. ఈ క్రమంలో ట్రైసై కిల్ అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో ఆయనకు బలమైన గాయాలు కాగా స్థానికులు అంబులెన్స్‌లో దవాఖానకు తర లించగా పరిస్థితి విషమించ డంతో మెరుగైన చికిత్స కోసం కర్నూల్ దవాఖా నకు తర లించారు. కాగా చికిత్స పొం దుతూ శ్రీనివాసులు శని వారం మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 5: మండలంలోని సల్కలాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి సైడ్ వాల్ నిర్మాణం చేపడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని శనివారం గ్రామస్తులు కొందరు తాసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సల్కలాపూర్ గ్రామ శివారులో 78,79 సర్వే నెంబర్ భూమిలో కేఎల్ఐ కెనాల్ కోసం సురేశ్‌రెడ్డి అనే వ్యక్తి నుంచిప్రభుత్వం భూమిని సేకరించి రికార్డు నుంచి భూమిని తొలగించి నష్టపరిహారం అందించిందని చెప్పారు. అయినప్పటికీ ఎకరన్నర భూమిని కబ్జా చేసి సైడ్ వాల్ కడుతున్నాడని, ఈ అక్రమ సైడ్ వాల్ నిర్మాణాన్ని అడ్డుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతిలో కోరినట్లు చెప్పారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు ఉన్నారు.

కేటీదొడ్డి ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

గద్వాల అర్బన్, ఏప్రిల్ 5 : భూమి వ్యవహారంలో కేటీ దొడ్డి ఎస్సై అవతలి వ్యక్తులకు వత్తాసు పలుకుతూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితురాలు సత్యమ్మ కలెక్టర్‌ను ఆశ్రయించారు. కేటీదొడ్డి మండలంలోని చింతల కుంట గ్రామానికి చెందిన సత్యమ్మ శనివారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భం గా బాధితులు మాట్లాడుతూ గ్రామంలో 517 సర్వే నెంబ ర్‌లో 3ఎకరాల4 గుంటల పొలం తనకు, అలాగే 3ఎకరాల 6 గుంటల పొలం తన చెల్లెలు పద్మమ్మ కలిసి మొత్తం 6ఎక రాల10 గుంటల పొలంలో హద్దుల వద్ద పెద్దల సమక్షంలో రాళ్లు పాతినట్లు పేర్కొన్నారు. కాగా సర్వే నెంబర్ 516లోని తమ పక్క పొలం వారు తమ పొలంలో కొంత భాగం వారి కి వస్తుందని దౌర్జన్యం చేస్తున్నారన్నారు. ఈ విషయంపై కోర్టు ఆశ్రయించి ఇంజక్షన్ ఆర్డర్ పొంది పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సైని న్యాయం చేయాలని కోరగా.. తమను పట్టించు కోకుండా అవతలి వ్యక్తులకు వత్తాసు పలుకుతూ ఇబ్బంది గురిచేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్తను బైండవర్ చేసి పొలం జోళికి వెళ్తే కేసు నమోదు చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. అంతే కాకుండా వారికి రక్షణ కల్పిస్తూ పొలం దున్నే సమయంలో పోలీస్ సిబ్బందిని కాపాల పెడుతున్నట్లు తెలిపారు. ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని, అలాగే తమను ఇబ్బందిలకు గురిచేస్తు న్న కేటీదొడ్డి ఎస్సైపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కలుకుంట్లలో స్వచ్ఛభారత్

మానవపాడు, ఏప్రిల్ 5: మండలంలోని కలుకుం ట్లలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వ హిం చారు. శుక్రవారం శాంతినగర్ డిగ్రీ కళా శాల విద్యార్థుల ఆధ్వ ర్యంలో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా రెండవ రోజు కలుకుం ట్లలోని ముళ్ల పొదలను తొల గించి స్వచ్ఛభారత్ నిర్వహిం చారు. స్వచ్ఛభార త్‌లో సుమారు 50మంది వలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ఎస్‌పీవో రాఘవేందర్, ఏడుకొం డలు, ప్రదీప్‌కుమార్, మహేశ్, హర్షకుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ సేవలు అభినందనీయం

గోపాల్‌పేట, ఏప్రిల్ 5 : సమాజంలో ఎన్ఎస్ఎస్ సేవలు అభినంద నీయమని ఎస్సై నరేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో వనపర్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ ఎస్ సెల్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్య క్రమాన్ని ఎస్సై ప్రారంభిం చారు. ఎన్ఎస్ ఎస్ విద్యార్థినులు పోలీస్‌స్టే షన్ చుట్టు పక్కల, కోదం డరామస్వా మి ఆలయ ఆవ రణలో శ్రమ దానం చేసి పరిసరాలను శుభ్ర పరిచారు. అనంతరం గ్రామస్తులకు బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, నిరక్షరా స్యత నిర్మూలన, సైబర్ నేరాల వంటి వాటిపై అవగాహన కలిగిం చారు. కార్యక్ర మంలో ప్రోగ్రాం అధికారులు శ్రీనివాస్, రూప లక్ష్మి , కళా శాల విద్యార్థినులు పాల్గొన్నారు.

గోపాల్‌పేటలో శ్రమదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

సొమ్ము ఒకరిది.. సోకు మరొకరిది

- బీజేపీ మండల అధ్యక్షుడు ఈశ్వర్


రేషన్‌షాపును పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

అలం పుల్, ఏప్రిల్ 5: సొమ్ము ఒకరిదైతే సోకు మరొకరి ది అన్నట్టు కేంద్ర ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో నిధులు ఖర్చు చేసి పేదలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తుంటే.. కేవలం రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవం త్‌రెడ్డి ఫొటోలు పెట్టు కోవడం ఎంతవరకు సమంజసమని బీజేపీ మం డల అధ్య క్షుడు గొంగళ్ల ఈశ్వర్ అన్నారు. శనివారం మండలంలోని బుక్కాపురంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కేంద్రాన్ని సందర్శించి మాట్లా డారు.. కేంద్ర ప్రభుత్వం ఆయిదు కేజీల బియ్యం ఇస్తుం డగా, రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక్క కిలో బియ్యం మాత్రమే ఇస్తుందన్నారు. సహాయం తక్కువ పబ్లి సిటి ఎక్కువ అని ఆరో పిం చారు. కార్యక్రమంలో నాయకులు రంగస్వామి, జగన్మోహన్ రెడ్డి, సుధాకర్ యాదవ్, దేవేంద ర్ డ్డి, రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

కిష్టాపురంలో అఖండ భజన ప్రారంభం

అయిజ రూరల్, ఏప్రిల్ 5: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కిష్టా పురంలో ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఉదయం అఖండ భజన ప్రారంభమైంది. ఇందులోభాగంగా అఖండ భజన ఆది వారం ఉదయం కొనసా గుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. భజనలో వివిధ గ్రామాల భజన బృందాలు పాల్గొన్నాయి.

కిష్టాపురంలో అఖండ భజన నిర్వహిస్తున్న భక్తులు

డాక్టరేట్ అందుకుంటున్న ఉపేందర్‌రెడ్డి

కంచిరావుపల్లి వాసికి డాక్టరేట్

పెబ్బేరు, ఏప్రిల్ 5: పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన పుల్లూర